
ఎల్.ఎన్.పేట: కొత్తబాలేరు చర్చిలో ఏర్పాటు చేసిన క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్న మామిడి శ్రీకాంత్


సారవకోట: మండల కేంద్రంలోని చర్చిలో గీతాలాపన చేస్తున్న క్రిస్టియన్లు


సరుబుజ్జిలి: మండల కేంద్రంలోని కృపామందిరంలో దుస్తులు పంపిణీ చేస్తున్న దృశ్యం


నరసన్నపేట: బుచ్చిపేటలో ఏర్పాటు చేసిన క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్న పాస్టర్లు

లోక రక్షకుడు ఏసు

ఏసుక్రీస్తు లోక రక్షకుడని పలువురు వక్తలు అన్నారు. సోమవారం క్రిస్మస్ వేడుకలు వాడవాడలా భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. చర్చిల్లో ప్రత్యేక ప్రార్థనలు ఆలపించారు. కేక్‌లు కట్ చేసి పంచి పెట్టారు. పలుచోట్ల పేదలకు దుస్తులు పంపిణీ చేశారు. మానవులకు బాధల నుంచి విముక్తి కలిగించేందుకు, స్వస్థత చేకూర్చేందుకు ఈ లోకానికి మానవ రూపంలో వచ్చిన దేవుడు క్రీస్తు అని ఫాదర్లు, పాస్టర్లు పేర్కొన్నారు. చిన్నారులు, యువత ఆటపాటలతో సందడి చేశారు. ఈ కార్యక్రమాల్లో ప్రజాప్రతినిధులు, వైఎస్సార్‌సీపీ నాయకులు పాల్గొన్నారు. - సాక్షి నెట్‌వర్క్


జలుమూరు: పాగోడులో మాట్లాడుతున్న పాస్టర్ ఒనే సీము


కొత్తూరు: ఉల్లిమానుగూడ చర్చిలో గిరిజనలకు చీరలు, దుప్పట్లు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే రెడ్డి శాంతి


సారవకోట: ధర్మలక్ష్మీపురంలో వృద్ధులకు దుస్తులు పంపిణీ చేస్తున్న ఫాదర్ బంగారి ప్రేమానందం


జలుమూరు: సీతారామపురంలో క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న పాస్టర్ రవిబాబు, తదితరులు


ఆమదాలవలస రూరల్: ఆమదాలవలసలోని కృష్ణాపురం గ్రేస్ గాస్పల్ చర్చిలో బహుమతులు అందజేస్తున్న పాస్టర్ కృపావరం


నరసన్నపేట: మండల కేంద్రంలోని ఎస్సీ బాలికల వసతి గృహంలో బాలికల సందడి


హిరమండలం: పిండ్రువాడ కాలనీలోని చర్చిలో ప్రార్థనలు చేస్తున్న దృశ్యం


పాతపట్నం: మండల కేంద్రంలోని జేసీపీఎం చర్చిలో కేక్ కట్ చేస్తున్న పాతపట్నం సీఐ వినోద్ బాబు


ఆమదాలవలస రూరల్: కల్వరిమెట్ట చర్చి వద్ద వస్త్రాలు పంపిణీ చేస్తున్న పాస్టర్ అరుణ్‌కుమార్


పాతపట్నం: కొరసవాడలోని ఆంధ్రా బాపిస్ట్ చర్చిలో నత్యం చేస్తున్న చిన్నారులు


కొత్తూరు: పారాపురంలో మాట్లాడుతున్న తూర్పు కాపు కార్పొరేషన్ రాష్ట్ర చైర్మన్ మామిడి శ్రీకాంత్


పొందూరు: మండల కేంద్రంలోని పార్వతీ నగర్ కాలనీ సీఎంసీ చర్చిలో బహుమతులతో చిన్నారులు


పొందూరు: మండల కేంద్రంలోని పార్వతీ నగర్ కాలనీ సీఎంసీ చర్చిలో క్రిస్మస్ సంబరాలు నిర్వహిస్తున్న దృశ్యం

సామూహిక రుద్రాభిషేకాలు


సామూహిక రుద్రాభిషేకాలు నిర్వహిస్తున్న సిద్ధాశ్రమం ప్రతినిధులు

నరసన్నపేట: స్థానిక ఇందిరానగర్ వద్ద ఉన్న సిద్ధాశ్రమంలో సోమవారం సామూహిక రుద్రాభిషేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా అయ్యప్ప స్వాములు ప్రత్యేక పూజలు, లక్ష బిల్వార్చన పూజలు చేశారు. అనంతరం పెద్ద ఎత్తున అన్న సంతర్పణ నిర్వహించారు. మధ్యాహ్నం అన్నసమారాధన ఏర్పాటు చేశారు. సిద్ధాశ్రమ కమిటీ ప్రతినిధులు చింతు రామారావు, తంగుడు జోగారావు, బోయిన ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

ఇంటింటికీ అయోధ్య రాముడి అక్షింతలు


పంపిణీకి సిద్ధం చేస్తున్న అక్షింతలతో భక్తులు

మెళియాపుట్టి: అయోధ్యలోని రాముడి సన్నిధిలో పూజించిన అక్షింతలు ప్రతీ ఇంటికి చేరితే ధన్యులవుతారనే ఉద్దేశంతో పంపిణీకి సిద్ధం చేశామని విశ్వహిందూ పరిషత్ పాతపట్నం సంఘ కార్యదర్శి మలగాపు లక్ష్మీనారాయణ అన్నారు. మండలంలోని పట్టుపురం కాశీవిశ్వేశ్వర స్వామి ఆలయ ప్రాంగణం వద్ద ఆయన మాట్లాడారు. నీలకంఠ స్వామి, రిటైర్డ్ ఉపాధ్యాయులు రాజమోహన్, ఎన్ని నూకయ్య, చక్రధరుడు, పాలతీర్థపు ఇంద్రసేనాచారి తదితరులు పాల్గొన్నారు.

భక్తిమార్గం ద్వారా జ్ఞానం

శ్రీకాకుళం కల్చరల్: భక్తిమార్గం ద్వారా జ్ఞానమార్గాన్ని పొందవచ్చని డాక్టర్ సనపల నారాయణమూర్తి అన్నారు. స్థానిక ఉపనిషన్మందిరంలో భగవద్గీత- జ్ఞానమార్గం అనే అంశంపై సోమవారం ప్రసంగం జరిగింది. తత్వాన్ని అర్థం చేసుకుంటూ గీతను అధ్యయనం చేసినవారే ఉత్తమ ఫలితాన్ని పొందగలరన్నారు. ముందుగా వక్త నారాయణ మూర్తిని సత్కరించారు.

భక్తితో ముక్తికి మార్గం

హిరమండలం: ప్రతి ఒక్కరూ భక్తి భావాలను కలిగి ఉండటం వల్ల వారికి ముక్తి మార్గం లభిస్తుందని ఉత్తరాంధ్ర సాధు పరిషత్ అధ్యక్షుడు, పొందూరు మండలం గారపేట ఆనందాశ్రమం నిర్వాహకులు శ్రీనివాసానంద స్వామీజీ అన్నారు. మండల కేంద్రంలోని పెద్దకోరాడ వద్ద సోమవారం సమరసత సేవా ఫౌండేషన్, హిందూ ధార్మిక సమ్మేళనం సంయుక్తంగా నిర్వహించిన ఆధ్యాత్మిక ప్రవచన కార్యక్రమంలో పాల్గొన్నారు. సనాతన, సాంస్కృతిక, సంప్రదాయాలపై అవగాహన కల్పించారు. ఆర్ఎస్ఎస్ విభాగ్ సేవా ప్రముఖ్ (విజయనగరం) కనుగుల సత్యం, ఆర్ఎస్ఎస్ శ్రీకాకుళం జిల్లా కన్వీనర్ రుప్ప రమణమూర్తి, సోమయాజుల కృష్ణప్రసాద రావు తదితరులు పాల్గొన్నారు.


ఆధ్యాత్మిక ప్రవచనాలు చెబుతున్న శ్రీనివాసానంద స్వామిజీ

టీఎస్ గుప్తకు ఘన నివాళి

నరసన్నపేట: స్వాతంత్య్ర సమరయోధుడు టంకాల శశిభూషణ గుప్త జయంతిని సోమవారం ఘనంగా నిర్వహించారు. స్థానిక గోరువాని చెరువు వద్ద టీఎస్ గుప్త విగ్రహానికి నరసన్నపేట పంచాయతీ వార్డు సభ్యుడు బీఎల్ శర్మ పూలమాల వేసి నివాళులర్పించారు. ఎస్‌వీసీటీ ప్రతినిధి రామారావు, స్థానిక కొత్తవీధికి చెందిన పలువురు మహిళలు పాల్గొన్నారు.


టీఎస్ గుప్త విగ్రహానికి పూలమాల వేస్తున్న బీఎల్ శర్మ

స్టార్ వాకర్స్ క్లబ్‌కు ఉత్తమ అవార్డు


శ్రీకాకుళం: షీల్డ్‌తో శ్రీకాకుళం స్టార్ వాకర్స్ క్లబ్ సభ్యులు

శ్రీకాకుళం: విశాఖపట్నంలో జరిగిన అంతర్జాతీయ నడక సంఘాల సదస్సులో శ్రీకాకుళం జిల్లా నడక సంఘాల సభ్యులు పతకాలు సాధించారని స్టార్ వాకర్స్ క్లబ్ అధ్యక్షుడు ఎస్.జోగినాయుడు తెలిపారు. ఈ నెల 24, 25వ తేదీల్లో విశాఖలో నడక సంఘాల పోటీలు నిర్వహించారు. శ్రీకాకుళం నగరానికి చెందిన స్టార్ వాకర్స్ క్లబ్‌కు ఉత్తమ అవార్డ్ దక్కింది. నడక సంఘాల నాయకులు జి.ఇందిరా ప్రసాద్, పి.జి.గుప్తా, కూన వెంకటరమణమూర్తి, క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

పోలుమహంతికి విశిష్ట వాకర్స్ అవార్డు

శ్రీకాకుళం (పీఎన్‌కాలనీ): ఉత్తరాంధ్రలో గతంలో జిల్లా 102 వాకర్స్ ఇంటర్నేషనల్ గవర్నర్‌గా పనిచేసిన అనుభవంతో నడక ప్రాచుర్యం పెంచినందుకు గాను ఆదిత్య వాకర్స్ క్లబ్ వ్యవస్థాపకులు పోలుమహంతి ఉమామహేశ్వరరావుకి జ్ఞాపిక నందించారు. విశాఖలోని ఆంధ్రా యూనివర్సిటీ కాన్వోకేషన్ హాల్లో వాకర్స్ ఇంటర్నేషనల్ సమావేశంలో ఇంటర్నేషనల్ ప్రెసిడెంట్ ఎస్వీ రవీంద్ర నుంచి ఉమామహేశ్వరరావుకు అవార్డును అందించి సత్కరించారు. పూర్వ వాకర్స్ ఇంటర్నేషనల్ అధ్యక్షుడు ఎ.ఎస్.ఎన్.రాజుశర్మ, కృష్ణకుమారి, పద్మనాభం, మురళీమోహనరావు, ఆదిత్య వాకర్స్ క్లబ్ అధ్యక్షుడు బురిడీ గౌరీశంకర్, బి.ప్రభాకర్ పట్నాయక్, జి.ఆర్.జి.నాయుడు, సూర్య, రొక్కం నారాయణరావుదొర, పి.వి.గుప్త, నాగేశ్వరరావు, కె.వి.రమణమూర్తి, గవర్నర్ సత్యం పాల్గొన్నారు.

ట్రిపుల్ ఐటీకి వైద్యాధికారి నియామకం

ఎచ్చెర్ల క్యాంపస్: శ్రీకాకుళం రాజీవ్ గాంధీ వైజ్ఞానిక సాంకేతిక విశ్వవిద్యాలయంలో విద్యార్థులకు మెరుగైన వైద్య సేవలు అందించడమే లక్ష్యమని ఎస్ఎంపురం క్యాంపస్ డైరెక్టర్ కొక్కిరాల వెంకట ధన బాలజీ అన్నారు. క్యాంపస్ వైద్యాధికారిగా డాక్టర్ బి.అరుణ సోమవారం బాధ్యతలు స్వీకరించారు. పలు ఆస్పత్రుల్లో సినియర్ వైద్యాధికారిగా ఈమె సేవలు అందించారు. డైరెక్టర్ మాట్లాడుతూ చాన్సలర్ ప్రొఫెసర్ కేసీ రెడ్డి మార్గదర్శకాలకు అనుగుణంగా మెరుగైన వైద్య సేవలు అందించనున్నట్లు చెప్పారు. స్థానికంగా వైద్య సేవలు, అవసరమైన మందులు అందుబాటులో ఉంచుతున్నట్లు తెలిపారు. 24 గంటలూ అంబులెన్స్ అందుబాటులో ఉంచి అవసరమైతే శ్రీకాకుళం రిమ్స్ ఆస్పత్రికి తీసుకువెళ్తామన్నారు. ప్రధానంగా విద్యార్థినులు ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి పెడుతున్నట్లు తెలిపారు. పరిపాలన అధికారి మునిరామకృష్ణ నియామక ధ్రువీకరణ పత్రం అందజేశారు.

నేడు ఆడుదాం- ఆంధ్రా పోటీలు ప్రారంభం

సరుబుజ్జిలి: మండలంలోని గ్రామ సచివాలయాల పరిధిలో మంగళవారం ఆడుదాం- ఆంధ్రా క్రీడా పోటీలు జరగనున్నాయని ఎంపీడీఓ పీవీ మురళీ మోహన్‌కుమార్ సోమవారం వెల్లడించారు. రొట్టవలసలో ఎంపీపీ కిల్లి రమాదేవి, జెడ్పీటీసీ సురవరపు నాగేశ్వరరావు ఈ పోటీలు ప్రారంభిస్తారన్నారు. అధికారులు, ప్రజాప్రతినిధులు, క్రీడాకారులు హాజరుకావాలని కోరారు.

నేడు విశ్వబ్రాహ్మణ కార్యవర్గ ప్రమాణ స్వీకారం

జలుమూరు: చల్లవానిపేట దత్తుబాబు మామిడితోటలో మంగళవారం విశ్వబ్రాహ్మణ నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారం, వన సమారాధన ఉంటాయని అధ్యక్షుడు వమరవిల్లి వీరాస్వామి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి విశ్వబ్రాహ్మణ సామాజికవర్గం సభ్యులందరూ హాజరుకావాలని కోరారు.

ప్రత్యేక అలంకరణలో నీలమణి అమ్మవారు


నీలమణి అమ్మవారు

సారవకోట: మండలంలోని అవలింగి నీలమణి అమ్మవారిని సోమవారం ప్రత్యేకంగా అలంకరించారు. మంగళవారం మార్గశిర పౌర్ణమి పురస్కరించుకుని అమ్మవారికి తెల్లవారు జాము నుంచి ప్రత్యేక, విశేష పూజలు నిర్వహించనున్నట్లు అర్చకులు భాష్కరాచారి తెలిపారు.

తూర్పుకాపు సంక్షేమ సంఘ నియోజకవర్గ అధ్యక్షుడిగా చిన్నయ్య


శివ్వాల చిన్నయ్య

పాతపట్నం: మండలంలోని తిడ్డిమి గ్రామానికి చెందిన శివ్వాల చిన్నయ్యను తూర్పుకాపు సంక్షేమ సంఘం నియోజకవర్గ అధ్యక్షుడిగా నియమించారు. ఏపీ తూర్పుకాపు సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఆలిండియా తూర్పుకాపు సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు పిసిని చంద్రమోహన్ జిల్లాలోని 8 నియోజకవర్గాలకు అధ్యక్షులను నియమించారు. తూర్పుకాపు సంక్షేమాన్ని అభివృద్ధి చేస్తానని, తనను నియమించినందుకు సహకరించిన గౌరవ అధ్యక్షుడు పతివాడ గిరిశ్వరరావు, జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ కద్దాలా శ్యామసుందర్, జిల్లా అధ్యక్షుడు కొయిలాపు శ్రీనివాసరావుకు సోమవారం ఒక ప్రటనలో కృతజ్ఞతలు తెలిపారు.

మండల సమావేశం రేపు

సారవకోట: స్థానిక మండల పరిషత్ సమావేశ మందిరంలో ఈ నెల 27న మండల సర్వసభ్య సమావేశం నిర్వహించనున్నారు. ఈ మేరకు ఎంపీడీఓ రాంబాబు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎంపీపీ చిన్నాల కూర్మినాయుడు అధ్యక్షతన సమావేశం ఉంటుందన్నారు. మండల స్థాయి అధికారులంతా తగిన సమాచారంతో హాజరుకావాలన్నారు.